# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 14 జూన్, 2026 | పేజీలు : 08


## కాళేశ్వరం ఆలయంలో శని భక్తుల సందడి



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ఆలయంలో శనివారం శని త్రయోదశి సందర్భంగా శని పూజల భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి తరలి వచ్చిన భక్తులు ముందుగా త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయంలోని నవగ్రహ మంటపంలో శని పూజలు ఆచరించారు. ఏలిన నాటి, అష్టమ, అర్థాష్టమ శని దోషాల ప్రభావ పీడిత భక్తులు శనికి ప్రీతికరమైన నువ్వుల నూనెతో తైలాభిషేకం నిర్వహించారు. అనంతరం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు.స్వామి వారి దర్శనాలకు భక్తుల రద్దీ పెరిగి క్యూలైన్లు భక్తులతో బారులు దీరి కిటకిటలాడాయి.

### అబద్ధాన్ని నిజంగా మార్చే సంస్కృతి
# ఒక్క కెసిఆర్ కుటుంబానికే సాధ్యం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** సింగరేణిని సర్వనాశనం చేసిన వారే ఇప్పుడు దాని పరిరక్షకులుగా మాట్లాడటం బిఆర్ఎస్ రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిజాన్ని అబద్ధంగా, అబద్ధాన్ని నిజంగా మార్చే సంస్కృతి ఈ రాష్ట్రంలో ఒక్క కేసీఆర్ కుటుంబానికే అలవాటైందని ఘాటుగా విమర్శించారు. భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని ఆదాయ వనరుగా కాకుండా దోపిడీ కేంద్రంగా మార్చిందని ఆరోపించారు. అందినకాడికి దోచుకుని, ఇప్పుడు సింగరేణి కోసం ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు మాట్లాడటం ప్రజలను మోసం చేసే ప్రయత్నమేనన్నారు. భూపాలపల్లికి రావాల్సిన 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంటును రాజకీయ ప్రయోజనాల కోసం యాదాద్రికి తరలించారని ఆరోపించారు. ప్రాజెక్టు వ్యయాలను అమాంతం పెంచి వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. నాసిరకం సామగ్రి, అవినీతి నిర్మాణాలతో ప్లాంటును పనికిరాని స్థితికి చేర్చారని అన్నారు. అలాగే సింగరేణి పరిధిలోని ప్రజల అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన డీఎంఎఫ్‌టీ, సీఎస్ఆర్ నిధులను సిద్దిపేట, హైదరాబాద్ వంటి ఇతర ప్రాంతాలకు తరలించింది. బీఆర్ఎస్ ప్రభుత్వమే కాదా అని ప్రశ్నించారు. గనుల వల్ల ఇబ్బందులు పడుతున్న భూపాలపల్లి ప్రజలకు న్యాయం చేయకుండా, రాజకీయ ప్రయోజనాల కోసం నిధులను మళ్లించారని ఆరోపించారు. మాజీ మంత్రి హరీష్ రావు భూపాలపల్లి పర్యటనలో సింగరేణిపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. సింగరేణిని బలహీనపరిచిన వారే ఇప్పుడు దాని గురించి నీతులు చెప్పడం ప్రజలు గమనిస్తున్నారు అని వ్యాఖ్యానించారు. ప్రజల తీర్పును ఇంకా అర్థం చేసుకోని బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలు, ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో రాష్ట్రాన్ని నష్టపరిచిన బీఆర్ఎస్‌కు ప్రజలు ఇప్పటికే గుణపాఠం చెప్పారని అన్నారు. అయినప్పటికీ తమ తప్పులను అంగీకరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం వారి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,టౌన్ అధ్యక్షుడు దేవన్,కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

### అర్వపల్లి గ్రామ అభివృద్ధికి
# మరో ముందడుగు



వివో, గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని అర్వపల్లి గ్రామంలో నిర్మించనున్న వివో భవనం, నూతన గ్రామపంచాయతీ నిర్మాణ పనులకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గ్రామాల సమగ్రాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆధునిక సౌకర్యాలతో గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. అర్వపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి కొనసాగుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల సహకారంతో అర్వపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండ మార్కెట్ కమిటీ
# పాలకవర్గం పదవీకాలం పొడిగింపు



**ప్రజాపక్షం/గూడూరు:** నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటి పాలక వర్గం పదవీకాలాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో ఆరు నెలల పాటు పొడిగించడంతో మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీ ష్‌రెడ్డి వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రైతులకు మరింత సమర్థవంతంగా సేవలు అందించే అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యేలు దొంతి మాధవ రెడ్డి డాక్టర్ మురళి నాయక్ ఎంపీ బలరాం నాయక్ తెలంగాణ ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులకు అందరికీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి మాట్లాడుతూ నెక్కొండ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న పాలకవర్గంపై ప్రభుత్వం మరోసారి నమ్మకం ఉంచి పదవీకాలాన్ని పొడిగించడం ఆనందంగా ఉందన్నారు.రైతులకు మెరుగైన మార్కెట్ సౌకర్యాలు పారదర్శక సేవలు అందించడంలో పాలకవర్గం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.భవిష్యత్తులో కూడా రైతుల సమస్యల పరిష్కారం మార్కెట్ అభివృద్ధి కోసం మరింత అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు.

**నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి మాట్లాడుతూ...**



నెక్కొండ మార్కెట్ కమిటి పాలకవర్గం పదవీకాలాన్ని మరో ఆరు నెలల పాటు కొనసాగించేలా కృషి చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉమ మురళి నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాధవ పెద్ది రమేష్ చంద్రార్ రెడ్డి మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి మాట్లాడుతూ నెక్కొండ మార్కెట్ కమిటి పాలకవర్గాన్ని పదవీకాలం పొడిగింపు వర్తించడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన ఆయన ప్రజాప్రతినిధుల ఆశీస్సులు సహకారంతో రైతులకు మరింత చేరువై సేవలు అందిస్తామని చెప్పారు. రైతుల ప్రయోజనాలే తమ ప్రధాన లక్ష్యమని మార్కెట్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి కొనసాగిస్తామని పునర్కొన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్లు సమ్మెట శ్రీను కందిక సుమలత తదితరులు పాల్గొని పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# అమెరికన్ సామ్రాజ్యవాదానికి తలొగ్గి దేశ ప్రయోజనాలు తాకట్టుపెట్టిన మోదీ

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్**

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ప్రపంచ దేశాలపై అమెరికన్ సామ్రాజ్యవాద దాడి పెరుగుతుందని, అమెరికా సామ్రాజ్య వాదానికి తలొగ్గి దేశ ప్రయోజనాలు మోదీ ప్రభుత్వం తాక్కట్టుపెడుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అబ్బాస్ విమర్శించారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో సీపీఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ తరగతులకు ఆయన హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ శిక్షణ తగరతులకు జిల్లా కమిటి సభ్యులు సుంచు విజేందర్ ప్రిన్సిపల్‌గా వ్యవహరించగా అబ్బాస్ మాట్లాడుతూ అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలన్నారు. దేశ సంపదను అంబానీ, అదానీలకు ఇస్తూ పేద, మధ్యతరగతి ప్రజలపై మాత్రం భారాలు మోపుతున్నారని విమర్శించారు. పెంచిన పెట్రోల్, డిజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. దేశంలో మోదీ ప్రభుత్వం ప్రజల మధ్య వైశమ్యాలను పెంచి పోషిస్తుందని, మాతాల మధ్య అగ్గి రాజేస్తూ వాటి మధ్యలో కూర్చొని చలికాచుకుంటుందన్నారు. ధరల పెంపు తప్పా ప్రజా సంక్షేమ చర్యలేవి మోదీ తీసుకురాదన్నారు. బీజేపి విధానాలను వ్యతిరేకించడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. ఎర్రజెండా ఆధ్వర్యాన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, శేఖర్, జిల్లా కమిటి సభ్యులు ప్రకాశ్, మండల కార్యదర్శి వెంకటేష్, నాయకులు రమేష్, సోమన్న, అజారుద్దీన్, ఎల్లయ్య, రవీందర్ రెడ్డి, నర్సింహులు, బలరాములు, అశోక్, రాములు, ఎల్లయ్య, లక్ష్మి, కల్పన, గాలయ్య, బలరాములు, గాలయ్య, రమేష్, మనోహర్, కనకయ్య, లత కుమారి, బుచ్చమ్మ, హంసవ్వ, రాజేశ్వరి, అనిత, సుభాషిణి, సరోజన, తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో కోలుకున్న వారిని పరామర్శించిన సర్పంచ్

**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ మండలం పత్తిపాక గ్రామంలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొంది స్వగృహాలకు చేరుకున్న గ్రామస్తులను పత్తిపాక సర్పంచ్ లావుద్యా సామ్య నాయక్ పరామర్శించారు. హైదరాబాద్‌లోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందిన బొల్లెబోయిన కొమురయ్య, ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న ఉసిల్లపాటి కొమ్మాలు, హన్మకొండలో కిడ్నీ శస్త్ర చికిత్స చేయించుకుని కోలుకుంటున్న ఈదునూరి రమలను వారి నివాసాలకు వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులు త్వరగా పూర్తి స్థాయిలో కోలుకొని సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బానోత్ విజేందర్, లావుద్యా తరుణ్, రాయపూరి అశోక్, హేమలత, బాదావత్ సునీల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉసిల్లపాటి రాజు, గౌరవ అధ్యక్షుడు పసునూటి లక్ష్మి నారాయణ, బానోత్ గోపి నాయక్, దొమ్మటి వెంకట్ నారాయణ, జిల్లా ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు బోడ శ్రీకాంత్, మాజీ వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ రక్త దాన దినోత్సవ శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/వరంగల్ :** ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులను చైతన్యపరుస్తూ వినూత్నమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న సామాజిక కార్యకర్త, యువకుడు మునిగాల రాంప్రసాద్ ఈ సందర్భంగా 17వ సారి రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు.కేవలం తాను రక్తదానం చేయడమే కాకుండా, కళాశాల విద్యార్థులందరినీ ఏకం చేస్తూ ఆపదలో ఉన్న రోగులకు తక్షణమే రక్తాన్ని అందించే లక్ష్యంతో All GPTs Blood Group Donors అనే ప్రత్యేక సేవా విభాగాన్ని ఆయన ప్రారంభించారు. అత్యవసర సమయాల్లో రక్తం దొరక్క అల్లాడే పేద రోగులకు ఈ గ్రూప్ ద్వారా విద్యార్థులు ఉత్సాహంగా రక్తదానం చేస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా మునిగాల రాంప్రసాద్ మాట్లాడుతూ... వరంగల్ జిల్లా యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక 2000 మందికి ఆపదలో ఉన్నవారికి రక్తం అం Zదించడం జరిగిందనీ,తాను మెగాస్టార్ చిరంజీవి సామాజిక సేవలను స్ఫూర్తిగా తీసుకుని ఈ అడుగులు వేస్తున్నానని తెలిపారు. గతంలోనూ వాట్సాప్ గ్రూపుల ద్వారా నిధులు సేకరించి, నిరుపేదల అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, లాక్‌డౌన్, ఇతర కష్ట కాలాల్లో మందులు, బట్టలు, కూరగాయలు, బియ్యం వంటి నిత్యావసర వస్తువులను అందించి ఎందరికో అండగా నిలిచారు. ఈ సేవా ప్రయాణంలో తనకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రక్తదానం.. మనుషులను కలిపే బంధం. All GPTs Blood Group Donors తో ప్రతి విద్యార్థి ఇకపై ఒక ప్రాణదాత!అని పేర్కొన్నారు.

## బిసి(డి)లో ఉన్న ముదిరాజులను బిసి(ఏ)లో చేర్చడం అన్యాయం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్‌:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిసి(డి)లో ఉన్న ముదిరాజ్ కులాన్ని బిసి(ఏ)లో చేర్చడం అన్యాయమని తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర(బెస్త) సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాక ఓం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి పాక వెంకటేశ్వర్లు, నగర అధ్యక్షులు తత్తరి లక్ష్మ ణ్ అన్నారు. ఈ సందర్భంగా ప్రదేశ్ గంగపుత్ర(బెస్త) సంఘం వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఏకశిలా పార్క్ జయశంకర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి బిసి కమిషన్ చైర్మన్‌ను కలిసి ముదిరాజ్‌లను బిసిడి నుండి బిసిఏలో చేర్చాలని మెమోరాండం ఇవ్వడం సరికాదని, ఇది వారి మంత్రి హోదాను దుర్వినియోగం చేయడమేనని అన్నారు. దీనివలన బిసిఏలో ఉన్న 68 కులాలకు అన్యాయం చేయడమేనని అన్నారు. ముదిరాజ్‌ల వృత్తి కేవలం పండ్లు తోటల నిర్వహణ, అమ్మడం మాత్రమేనని కానీ గత కొంత కాలంగా ముదిరాజ్‌లు చేపల వృత్తి చేస్తుండడం, సొసైటీలో డామినేషన్ చేయడం వలన అనేక మంది గంగపుత్రులు(బెస్త) రోడ్డున పడ్డారని అన్నారు. ముదిరాజ్‌లను బిసిఏలో చేర్చడం వలన 68 బిసిఏ కులాలకు రిజర్వేషన్, అన్ని రంగాల్ల అన్యాయం జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీహరి ఇలాంటి ఆలోచనను విరమించుకోవాలని అన్నారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిసి ఏ కులాలను కలుపుకొని పెద్దయెత్తున ఆందోళన నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ గంగపుత్ర సంఘం(బెస్త) నాయకులు ప్రొఫెసర్ డాక్టర్ గోపు సుధాకర్, పద్మ మహిపాల్, పొక్కుల కృష్ణమూర్తి, పాత్కాల రమేష్, జిల్లా, నగర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి ఇంటి గోడలు కూలిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయాలు



**ప్రజాపక్షం/రాయపర్తిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మలయాపల్లి గ్రామంలో గురువారం కురిసిన అకాల గాలి వర్షానికి గుడికందుల మణెమ్మ, ఉప్పాల ఎల్లయ్య, భాషబోయిన బుచ్చేల్లయ్య, గడ్డం ఎల్లమ్మ, గజవెల్లి భాగ్యమ్మ, గాజు రమాదేవి, రాచకొండ పురుషోత్తం, వశపాక యాకమ్మ, వశపాక లావణ్య, వశపాక కేతమ్మ, గజవెల్లి ప్రమీలలకు చెందిన ఇంటి గోడలు, పైకపుపలు కూలిపోవడంతో నిరాశ్రయులు అయ్యారు. విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఇంటి గోడలు పైకప్పులు కూలిపోయిన కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యం కలిపించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుటుంబాలకు ఆర్థిక సహాయాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, మండల పార్టీ నాయకులు లేతకుల రంగారెడ్డి, సంకినేని ఎల్లస్వామి, దోకుడు దేవేందర్, గుడి యుగేందర్ రెడ్డి, దోకుడు సొమెందర్, గజవెల్లి రాజు, దోమల కుమార్, వశపాక రాజు, వశపాక బాబు, వశపాక విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలో కార్యదర్శులకు సన్మానం

**ప్రజాపక్షం/గణపురంః** గణపురం మండలంలోని కొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయిని రమేష్ కుమార్ ఉద్యోగ బదిలీని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ మద్దెల విజయ అశోక్ అధ్యక్షతన ఘనగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన గ్రామానికి అందించిన సేవలను గ్రామస్థులు కొనియాడారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన జయ్యారం నరేష్‌కు ఘన స్వాగతం పలికి పూలమాలలు శాలువాలతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మామిడి సారయ్య, ఉపేందర్ రావు, మత్స్యశాఖ అధ్యక్షులు చాడ కృష్ణస్వామి ముదిరాజ్, బాలకృష్ణ, చిరంజీవి, మాజీ సర్పంచ్ రవి, మాజీ ఉప సర్పంచ్ కొత్తపల్లి కుమారస్వామి, మహిళా సంఘాల సభ్యులు, హెల్త్ సెంటర్ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, కారోబార్ ప్రశాంత్, గ్రామ పంచాయతీ సిబ్బందిరవి, కొమరయ్య, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### పొల్యూషన్ కేంద్రాలుగా ఇటుక బట్టీలు

## పర్మిషన్లు లేకుండానే నిర్వహణ

**ప్రజాపక్షం/ములుగుః** ములుగు జిల్లాలోని ఇంచర్ల గ్రామ సమీపంలో ఉన్నటువంటి ఇటుక బట్టీలు కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి పర్మిషన్ లేకుండా నడుపుతూ పొల్యూషన్ కేంద్రాలుగా మారుతున్నారు. ఇప్పటి వరకు సంబంధిత అధికారులు వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తుడడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సమీపంలో ఉన్న ఇటుక బట్టీల పొల్యూషన్ పడక గ్రామస్తులకు విష జ్వరాలు వస్తున్నాయని గ్రామస్తులు అంటున్నారు. కానీ గ్రామంలో ఉన్న ఇటుక బట్టీలు, ఊరికి కిలోమీటర్ దూరంలో ఉండాలి, గ్రామ సరిహద్దులో ఉండే సరికి గ్రామస్తులకు పొల్యూషన్ పడక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇన్ని సంవత్సరాలుగా నడుపుతున్న ఇటుక బట్టీల యజమానిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అంటున్నారు.

**పర్మిషన్ లేని ఇటుక బట్టీలపై చర్యలు తీసుకుంటాం**

పర్మిషన్ లేని ఇటుక బట్టీలపై చర్యలు తీసుకుంటామని ఇంచర్ల గ్రామ కార్యదర్శి అరుణ్ అన్నారు. పర్మిషన్ లేని ఇటుక బట్టిలపై వివరణ కోరగా కార్యదర్శి మాట్లాడుతూ పర్మిషన్ లేని ఇటుక బట్టి యజమానిపై చర్యలు తీసుకుంటామని నోటీసులు జారీ చేస్తామని అన్నారు. ఇన్ని సంవత్సరాలైన నడుపుతున్న ఇటుకబట్టి యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకొని నోటీసులు జారీ చేస్తామని అలాగే గ్రామంలో నివసిస్తున్న ప్రజలకు కూడా ఎలాంటి ఆటంకం కలుగకుండా చర్యలు తీసుకుంటామని కార్యదర్శి తెలిపారు.

## రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్



**ప్రజాపక్షం/గణపురంః** గణపురం మండల కేంద్రానికి చెందిన రావుల రమేష్ గౌడ్ శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను గణపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ పరామర్శించారు. రమేష్ మృతి పట్ల తీవ్ర దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఎంపిపి వడ్లకొండ నారాయణ గౌడ్, గణపురం మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్, వార్డు సభ్యులు తిక్క రాధాకృష్ణ, తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం విజయవంతమైంది

**ప్రజాపక్షం/కమలాపూర్‌ః** మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ




సూచన మేరకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు బిజెపి కార్యకర్తలందరూ మన బడి మన బాధ్యత కార్యక్రమం చేపట్టిన బిజెపి మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమలాపూర్ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమంలో పాల్గొని పాఠశాలలను శుభ్రపరచడం జరిగింది. కమలాపూర్ మండల కేంద్రంతో పాటు అంబాల, భీంపల్లి, శనిగరం, మాదన్నపేట్, ఉప్పల్, శంభునిపల్లి, మర్రిపల్లి గూడెం, పంగిడిపల్లి గ్రామాల్లో బిజెపి కార్యకర్తలు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. అదే విధంగా ఈనెల 16న కమలాపూర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బడి ఈడు పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించే విధంగా కార్యకర్తలందరూ ర్యాలీ చేపట్టడం జరుగుతుందని, మన ఊరు మన బడి ఈ బడిని కాపాడుకుందాం అంటూ బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్, బిజెపి కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వ పథకాలు అందాలంటే రిజిస్ట్రీ నమోదు తప్పనిసరి

ప్రజాపక్షం/కమలాపూర్: కమలాపూర్ మండలంలో ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర పరిశీలించి ప్రభుత్వ పథకాలు అందాలంటే రిజిస్ట్రీ నమోదు తప్పనిసరి అని రైతులకు సూచించారు. మర్రిపల్లి గూడెం, మాదన్నపేట గ్రామాలలో రైతు నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి రైతులతో మాట్లాడుతూ... గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్ట్రర్ తప్పకుండా చేసుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకున్నటువంటి రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడిని తీసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిపెల్లి గూడెం గ్రామ సర్పంచ్ కదురు కవిత తిరుపతి, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, మండల వ్యవసాయ అధికారి వేణు, ఏవోలు, రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల దోపిడీని ప్రభుత్వం అరికట్టాలి

ప్రజాపక్షం/జనగామటౌన్: జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల పేరుతో విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులు, తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతున్న యాజమాన్యాలపై ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యార్థి సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. శనివారం జిల్లా కేంద్రంలో జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో విద్యార్థి నాయకులు మాట్లాడుతూ జిల్లాలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థికంగా దోచుకుంటున్నారని, పాఠశాలల యాజమాన్యాలు అధిక ట్యూషన్ ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర విద్యా సామాగ్రిని బలవంతంగా విక్రయిస్తూ దోపిడీకి పాల్పడుతున్నాయని ఆరోపించారు. కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీజీవీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ కౌశిక్, వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నల్ల రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన బడే నాగజ్యోతి

ప్రజాపక్షం/తాడ్వాయి: ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అయిన వల్లెపు సారయ్య కుమారుడైన వల్లెపు జానకిరామ్ విద్యుత్ షాక్‌కు గురై అకాల మరణం చెందిన జానకిరామ్ కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి శనివారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కానిస్టేబుల్ కుర్సం అశోక్ కుమారుడైన కుర్సం హర్షవర్ధన్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట మాజీ మండలాధ్యక్షుడు దండుగుల మల్లయ్య, మాజీ ట్రస్టు బోర్డు చైర్మన్ కాక లింగయ్య, కాయం ఎల్లయ్య, భూక్య శ్రీను, సతీష్ చారి, తాడ్వాయి మండల మాజీ యూత్ అధ్యక్షులు కోట సురేష్, కోయిలకుంట్ల ప్రసాద్ చారి, కొమరం సిద్దు, నల్లమొక్క లక్ష్మీ సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పరిరక్షణతోనే ప్రజా ఆరోగ్య సంరక్షణ



ప్రజాపక్షం/కమలాపూర్: గ్రామంలో పారిశుద్ధ్య పరిరక్షణతోనే ఆరోగ్య సంరక్షణ సాధ్యమవుతుందని, స్వచ్ఛ కమలాపూర్ లక్ష్యంగా ఊరు కోసం ఒక్కరోజు శ్రమదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ అన్నారు. కమలాపూర్ లో వరుసగా ఆరోవారం ఊరు కోసం ఒక రోజు శ్రమదానం కార్యక్రమం గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతీ పాలక మండలి సభ్యులు ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రముఖ ఆంగ్ల ఉపాధ్యాయుడు, తెలంగాణ ఉద్యమకారుడు కూరపాటి సత్యప్రకాష్ రావులతో కలిసి శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. కమలాపూర్ లోని 16వ వార్డు బిసి కాలనీ, ఎస్‌సి కాలనీ క్వార్టర్స్‌లో శ్రమదానంతో మురికి కాలువలు శుభ్రం చేసి రహదారులు శుభ్రం చేశారు. పారిశుద్ధ్య పరిరక్షణ పై కాలనీవాసులకు, గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామంలో ప్రతి వారం నిర్వహిస్తున్న ఊరు కోసం ఒక్కరోజు కార్యక్రమానికి అన్ని వర్గాల నుంచి మంచి స్పందన లభిస్తుందని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పుల్ల ఐలయ్య, ఓస్కుల కీర్తన, రాంశెట్టి రాజయ్య, ఎండబెల్లి మల్లారెడ్డి, మౌటం నాగరాజు, పుల్ల శ్రీనివాస్, ఆవునూరి తిరుపతి, నాయకులు మార్క అశోక్, కాసిం, జన్ను బిక్షపతి, పిల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి లో మనబడి – మన బాధ్యత కార్యక్రమం



ప్రజాపక్షం /ఎల్కతుర్తి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల సుపరిపాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఎల్కతుర్తి మండలంలో మనబడి మన బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బీజేపీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రంగా తీర్చిదిద్ది, విద్యార్థులకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు. విద్య ప్రతి చిన్నారి హక్కు అని పాఠశాలకు దూరంగా ఉన్న పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందని ప్రతి చిన్నారి చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి విద్యార్థుల భవిష్యత్తు సమాజ ప్రగతి ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని అన్నారు. ప్రతి బిడ్డ బడిలోకి ప్రతి గ్రామం విద్యాభివృద్ధి వైపు అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా కొనసాగిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమం లో ఎర్రగొల్ల శ్రీనివాస్, కంచెర్ల శంకరయ్య, జనగాని కిష్టయ్య, ముష్క వెంకటేష్, ఆడెపు శ్రీవర్ధన్, చీదురాల వెంకటేష్ ,వార్డ్ మెంబర్ నాంపల్లి మమతా, అశోక్, పల్లెపాటి మధుకర్, ఎర్రోళ్ల రాజు, జయందర్, చేరాల రంజిత్, మాచర్ల తిరుపతి, మాచర్ల శంకర్, పాల్గొన్నారు.

# ఉచిత వేసవి క్రికెట్ కోచింగ్ క్యాంప్




ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సహకారంతో వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వంగపల్లి లోని డబ్ల్యూడీసీఏ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఉచిత వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని యువతలోని క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి డబ్ల్యూడీసీఏ, హెచ్‌సీఏ సంయుక్తంగా ఇలాంటి ఉచిత శిక్షణ శిబిరాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారుల ప్రోత్సాహానికి పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. యువ క్రికెటర్లు క్రమశిక్షణతో ఆడుతూ, ఫిట్‌నెస్‌పై దృష్టి సారించి భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ జట్లకు ప్రాతినిధ్యం వహించేలా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం యువ క్రీడాకారులకు సర్టిఫికెట్లు, స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు.ఈ ముగింపు వేడుకల్లో డబ్ల్యూడీసీఏ నిర్వాహకులు, హెచ్‌సీఏ ప్రతినిధులు, సీనియర్ క్రీడాకారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 75 సార్లు రక్త దానం చేసిన ప్రభుత్వ టీచర్

ప్రజాపక్షం/హనుమకొండ: రక్త దానం ప్రాణ దానంతో సమానం అన్న నినాదాన్ని అక్షరాల సాకారం చేస్తూ ప్రతి మూడు నెలల కోసారి రక్త దానం చేస్తూ రక్త దాత గా అందరి ప్రశంసలు పొందుతూ స్ఫూర్తిగా నిలిస్తున్నారు హన్మకొండ జిల్లా గోపాల్ పూర్ అరుణోదయ కాలని వన్ లో నివాసం ఉంటున్న కామిడి సతీష్ రెడ్డి. వీరి స్వగ్రామం భూపాల్ పల్లి జిల్లా చిట్యాల మండలం జడల్ పేట. దివంగత కామిడి మధుసూదన్ రెడ్డి, సుగుణా దేవి దంపతుల కుమారుడు కామిడి సతీశ్ రెడ్డి. మహా ముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో జీవ శాస్త్ర ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు.మొదటి నుండి సమాజ సేవ చేయడం అంటేవారికి ఇష్టం సమాజానికి ఏదో తన వంతుగా సేవ చేయాలనే ఉద్దేశం తో రక్త దానం చేయడం హాబీగా మలచుకున్నారు. సతీష్ రెడ్డి 1994 నుండి రక్త దానం చేస్తున్నారు.తమ సమీప బంధువు అనారోగ్యం పాలైనపుడు వారికి రక్తం అవసరం పడటంతో సతీష్ రెడ్డి రక్త దానం చేసి వారి ప్రాణాలు కాపాడగలిగారు.అప్పటి నుండి ప్రతీ ఏటా తప్పక మూడు నుండి నాలుగు సార్లు రక్త దానం చేస్తున్నారు.ఇప్పటి వరకు ఎన్నో రక్తదాన శిబిరాలు నిర్వహించారు. గతంలో లోక్ సత్తా స్వచ్ఛంద సంస్థ, వాకర్స్ అసోసియేషన్ లో పని చేస్తూ చాలా మంది మిత్రులతో రక్తదానం చేయించారు. ఉమ్మడి జిల్లాలో పలువురు జిల్లా కలెక్టర్స్, ఎస్ పిలు ,ఎంఎల్ ఏ,ఎం.పి ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు సన్మానాలు అందుకున్నారు. కరోనా సమయంలో కూడా అనేక సార్లు రక్త దానం చేసారు. ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేస్తూ అనేక సార్లు రక్త దానం చేస్తున్న సామాజిక జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు కామిడి సతీష్ రెడ్డి కి ప్రతి ఒక్కరూ అభినందనలు చెప్పాల్సిందే. వారిని ఆదర్శంగా తీసుకుని నేటి యువత రక్త దానం చేయడానికి ముందుకు రావాలి.రక్త దాత సుఖీభవ.

# వర్షపాతం నమోదు తర్వాతే పత్తి విత్తనాలు విత్తాలి



ప్రజాపక్షం/నడికూడ : నడికూడ మండల పరిధిలోని కౌకొండ గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా చేపడుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంలో రైతులు తమ వివరాలను నమోదు చేసుకోవాలని రైతులకు రైతు భరోసా,రైతు బీమా,పీఎం కిసాన్ సబ్సిడీలు,పంటల నమోదు,అమ్మకాలు,పంట నష్టపరిహారం తదితర సేవలను పారదర్శకంగా అందించేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ ఉపయోగపడుతుందని రైతులు వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్స్ పొందిన అధికృత డీలర్ల వద్ద విత్తనాలను కొనుగోలు చేసిన విత్తనాలకు రసీదు తీసుకొని పంట కాలం వరకు భద్రపరుచుకోవాలని అనుమానాస్పద విత్తనాల విక్రయాలపై వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలని సరైన వర్షపాతం నమోదైన తర్వాత పత్తి విత్తనాలు విత్తలని మహిళ కూలీలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి భాస్కర్,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ కరాటే-డో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కౌటిల్ రెడ్డి

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : స్పోర్ట్స్ కరాటేడో అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా మారంరెడ్డి కౌటిల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు నాయిని సదానందం శనివారం తెలిపారు. హనుమకొండలోని ఆర్ ఈసీ సమీపంలోని కేవీ స్ఆర్ ఫంక్షన్ హాల్ లో సంఘం సమావేశం జిల్లా సీనియర్ కరాటే మాస్టర్ పాపయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ట్రెజరర్ గా నాగమహేష్, ఆర్గనైజింగ్ సెక్రటేరిగా భరత్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ గా దుర్గప్రసాద్, సలీంపాషా, చీఫ్ అడ్వైజర్ గా గౌతమ్ సందీప్ తదితరులతో కూడిన నూతన కమిటీని అధ్యక్షులు నాయిని సదానందం తెలిపారు. తమ నియామకానికి సహకరించిన వారి నమ్మకాన్ని నిలబెడతామని తెలిపారు. స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సహాయ సహకారాలతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. కరాటే మాస్టర్ ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

# గడువులోపు పనులు పూర్తి చేయాలి

ప్రజాపక్షం/లింగాలఘణపురం: మండలం లోని కొత్త పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మహిళ భవనం పనులను గడువు లోపు పనులు పూర్తి చేయాలని, సర్పంచ్ గాదపాక విష్ణు కుమార్, సూచించారు. నిర్మిస్తున్న పనులను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ, భవన నిర్మాణ పనులను నాణ్యతతో కూడుకున్న పరిమాణం పనులను, నిర్వహించాలని, వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, జహంగీర్, పంచాయతీరాజ్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మొరం, ఇసుక తవ్వకాలపై ఉక్కుపాదం: ఎస్ఐ

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మొరం, ఇసుక తవ్వకాలు జరిపినా, నిల్వ చేసినా లేదా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని బచ్చన్నపేట ఎస్ఐ శ్రీకాంత్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు, రవాణాకు ఉపయోగించే వాహనాలను సీజ్ చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సహజ వనరులను అక్రమంగా తరలించడం చట్టరీత్యా నేరమన్నారు. అక్రమ తవ్వకాలకు పాల్పడే వారికే కాకుండా వారికి సహకరించే వాహన యజమానులు, డ్రైవర్లపై కూడా కఠినచట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.సమాచారం కోసం ప్రత్యేక నంబర్ మండల పరిధిలో ఎక్కడైనా అక్రమంగా మొరం, ఇసుక తవ్వకాలు లేదా రవాణా జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. సమాచారం అందించాల్సిన వారు 87126 85205 నంబర్‌కు సంప్రదించవచ్చన్నారు. ప్రజల సహకారంతోనే అక్రమ తవ్వకాలను పూర్తిగా అరికట్టాలని ఎస్ఐ శ్రీకాంత్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# సామాజిక న్యాయం రాజకీయ భాగస్వామ్యం కోసం ఐక్యం కావాలి

### జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్

**ప్రజాపక్షం/కాటారం:** సామాజిక న్యాయం రాజకీయ భాగాస్వామ్యం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఏకం కావాలని బిసి, ఎస్సీ, ఎస్టీ జేఏసి జిల్లా కన్వీనర్ రాదండి దేవేవందర్ పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలో సామాజిక న్యాయం,రాజ్యాధికరమే లక్ష్యంగా తలపెట్టిన భారీ బహిరంగ సభ కరపత్రాలను ఆవిశ్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ రాదండి దేవేవందర్,కోఆర్డినేటర్ కొత్తూరి రవిందర్ మాట్లాడుతూ ఈ నెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే భారీ భహిరంగ సభకు బిసి ఎస్టీ,ఎస్సీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినతర్వాత వెనుకబడిన వర్గాల జీవితాల్లో కొంత మార్పు వచ్చినాపూర్తిస్థాయిలో సామాజిక, ఆర్థిక, రాజకీయసాధికారత అందలేదని అన్నారు.జానాభా నిష్పత్తి ప్రకారంవాటా, రాజ్యాధికారం, దక్కాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో చైతనయం కల్పిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి, ఎస్సీ, ఎస్టీ జేఏసి జిల్లా కోకన్వీనర్ అజ్మీరా సమ్మయ్య నాయక్, నాయకులు చిట్యాల శ్రీనివాప్,అ ంబేద్కర్ సంఘం నాయకులు ఆయిలి వెంకన్న, ఆత్కూరి బాలరాజు, కోరాళ్ల శ్యామ్, ఖమ్మంపల్లి రమేష్, బొల్లి సురేష్ పాల్గొన్నారు.

# అంగవైకల్యాన్ని జయించి ఐఐటిలో సీటు సాధించి

**ప్రజాపక్షం/కాటారం:** దృఢ సంకల్పం పట్టుదల ఉంటే ఎలాంటి అవరోధాలనైనా అధిగమించి లక్ష్యాన్ని సాధించవచ్చని కాటారం జిల్లా పరిషత పాఠవాల విద్యార్థి చీమల కౌశిక్ నిరూపించాడు.అంగవైకల్యం ఉన్నప్పటికీ తన ప్రతిభతో ఐఐటి బాసర లో సీటు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచాడు .కాటారం మండలకేంద్రాఇని చేందిన కౌశిక్ చిన్నప్పటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకుని శారీరక ఇబ్బందులు ఎదురైనా ఏమాత్ర వెనుకడుగు వేయకుండా కష్టపడి చదివి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాడు.అతని ప్రతిభ,,గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసా రు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ కౌశిక్ సాధించిన విజయం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అన్నారు.అంగవైకల్యం విజయానికి అడ్డురాదని ఆత్మ విశ్వాసం,కృషి ఉంటే ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చని అన్నారు.కౌశిక్ భవిశ్యత్తులో ఉన్నతంగా దగాలని ఆకాంక్షించారు.

# కాళేశ్వరం డాక్ సేవక్ పదవీ విరమణ.

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పోస్టాఫీసులో గత 40 సంవత్సరాలుగా గ్రామీణ డాక్ సేవక్గా సేవలు అందించిన కాళేశ్వరం గ్రామానికి చెందిన సయ్యద్ యూసుప్ శనివారం పదవీ విరమణ చేయడంతో మహాదేవపూర్ సబ్ పోస్టాఫీసులో పోస్ట్ మాస్టర్ గందెసిరి లక్ష్మి నారాయణ ఆద్వర్యంలో యూ సఫ్ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు పోస్టాఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# స్పార్క్ కార్యక్రమంలో భాగంగా నీట్ పరీక్షకు సిద్ధమవుతున్న పోలీసు పిల్లలకు పేరణ్మాతిక సందేశం

### పోలీసు కుటుంబాలకు చెందిన పిల్లలు విద్యా-రంగంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాలి

### ఐఐటీ ఆడ్వాన్స్ లో ర్యాంక్ సాధించిన ఖాకీ కేడ్ వినయ్ నాయక్కు సన్మానం

### జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్




**ప్రజాపక్షం /సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పార్క్ కార్యక్రమంలో భాగంగా నీట్ పరీక్షకు సిద్ధమవుతున్న పోలీసు పిల్లలకు గత సంవత్సరం నీట్లో అర్హత సాదించి సంగారెడ్డి మెడికల్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థినులచే పేరణాత్మకత సందేశం అందించడం జరిగింది . ఈ సందర్భంగా సంగారెడ్డి మెడికల్ కళాశాలలలో ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న బి. అబిజ్ఞ ,కె. ప్రకృతివర్మ, ఎస్ సాయి శ్రీహిత, విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకుంటూ మనం సాదించగలం అనే దృఢ సంకల్పం మనలో ఉండాలని, అనవసరం ఓత్తిడులకు గురి కాకూడదు అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం నుంచే క్రమ పద్ధతిలో చదవడం ప్రారంభించాలని ఎక్కువ సంఖ్యలో మాడల్ పరీక్షలు రాస్తూ మనలో నమ్మకాన్ని పెంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగ సమయపాలన చాలా కీలకమని పరీక్షసమయంలో మొదటగా తమకు సులభమైన సబ్జెక్టులను ఎంచుకుని సాదన చేయడం ఉత్తమని అన్నారు. దీన్ని ద్వారా పోటీ పరీక్షల్లో సమయాన్ని ఆదా చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి ఏకాగ్రత్తతో పరీక్ష రాయాలని చిన్న చిన్న పోరపాట్లు చేసినా ఒక మార్కు తేడాతో ర్యాంకుల్లో వేలలో వెనుకబడే అవకాశం ఉంటుందని తెలిపారు. కచ్చితమైన సమాదానం తెలిసినప్పుడే బబ్లింగ్ చేయాలని పొరపాట్లకు అవకాశం లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ మాట్లాడుతూ నీట్ వంటి పోటీ పరీక్షలకు ప్రణాళికాబద్దంగా ఎలా సిద్ధం కావాలి సమయపాలన నిరంతర సాదన, ఆత్మవిశ్వాసం, లక్ష్యసాదనకు అవసరమైన క్రమశిక్షణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాదనకు కృషి చేయాలని విజయానికి పట్టుదల ,కష్టపడి చదవడం ఎంతో అవసరమని , ఖాకీ సిబ్బంది ,వారి పిల్లలు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటీ సాదనకు క్రమశిక్షణ,పట్టుదల నిరంతర సాదనతో ముందుకు సాగాలని పోటీ పరీక్షల్లో విజయం సాదించేందుకు సరైన ప్రణాళిక సమయపాలన నిరంతరం అద్యయనం ఎంతో ముఖ్యమని ,విజయం ఒక్కసారిగా ఎవరిని వరించదని మొదటి ప్రయతన్నంఓ విఫలమైన ఆత్మవిశ్వాసాని కోల్పోవద్దని సూచించారు. ఈ సందర్భంగా ఐఐటి అడ్వాన్స్ ర్యాంక్ సాదించిన ట్రాపిక్ కానిస్టేబుల్ రాందాస్ కుమారుడు వినయ్ నాయక్, ఎదిగినప్పుడే తల్లిదండ్రుల సంతోషాలకు అవదులు ఉండవని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు సిబ్బంది వారి పిల్లలు పాల్గొని తమ సందేశాలను నివృత్తి చేసుకోవడం జరిగింది.

# తెలంగాణ ఉద్యమ కారున్ని కోల్పోయాం

### ములుగు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి



**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలో రాజుపేట గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మలికంటి శంకర్ గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి శుక్రవారం హుటాహుటిన ఏటూరునాగారం హాస్పిటల్ లో మార్చరి రూమ్ లో ఉన్న మృతి దేహాన్ని సందర్శించి భావోద్వేగానికి గురై అలాగే శనివారం స్వగృహమైన రాజుపేటలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఓదార్చారు. ఈ సందర్భంగా నాగ జ్యోతి మాట్లాడుతూ, శంకర్ అకాల మరణం పార్టీకి, ఉద్యమ శక్తులకు తీరని లోటని పేర్కొంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయం లో కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మంగపేట మండల పార్టీ మాజీ అధ్యక్షులు కుదుముల లక్ష్మి నారాయణ, మండల మాజీ ప్రధాన కార్యదర్శి రాజుయాదవ్, మల్లూర్ దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, పార్టీ సీనియర్ నాయకులు, కర్రీ శ్యాంబాబు, చల్లగురుగుల తిరుపతి, పార్టీ నాయకులు ఎండి హుస్సేన్ పంజాల సత్యం రావుల రమణ చదలవాడ సాంబశివ రావు, రొడ్డ సుదర్శన్, సాంబులు గుండారాపు రమేష్,పిల్లలమర్రి వేణు, గౌని రమేష్ గౌడ్,మంచాల నాగేందర్ సోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

# జన రంజక పాలనను అందిస్తున్న బిజెపి

### రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** దేశంలో మోడీ ప్రభుత్వం జన రంజక పాలనను అందిస్తుందనిరాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ హాజరై మోడీ ప్రభుత్వ విజయాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ పుష్కరకాల పాలనను ఎలాంటి మచ్చ లేకుండా భారత జాతి గర్వపడేలా పూర్తి చేశారని, భారతీయ జనతా పార్టీ ఆయన నాయకత్వంలో దేశానికి సుస్థిరమైన, ప్రజాకేంద్రిత పాలన అందించిందని పేర్కొన్నారు. దేశ చరిత్రను, సంస్కృతిని, విశ్వాసాలను ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడిగా మోడీ నిలిచారని అన్నారు.ఒకప్పుడు ఆర్థిక సంక్షోభంలో ఉన్న భారత్ నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా ఎదిగిందని, కాపిటల్ ఎక్స్పెండిచర్ భారీగా పెరిగి మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగవంతమైందని తెలిపారు. మహిళల గౌరవాన్ని కాపాడేందుకు కోట్లాది మరుగుదొడ్లు నిర్మించడం, నాలుగు కోట్లకు పైగా ఇళ్లను నిర్మించి పేదల సొంతింటి కలను సాకారం చేయడం, కరోనా సమయంలో 80 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు అందించడం వంటి కార్యక్రమాలు చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.6,000 ఆర్థిక సహాయం, కృషి చేస్తోందని వివరించారు. అలాగే 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటకు తీసుకురావడం, మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశీయ తయారీని ప్రోత్సహించడం, రక్షణ రంగంలో దిగుమతుల దేశం నుంచి ఎగుమతుల దేశంగా భారత్ ఎదగడం, గ్రీన్ ఎనర్జీ రంగంలో ముందంజ వేయడం, ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవడం, రూ.6300 కోట్లతో పునరుద్ధరించడం, కోచ్ ఫ్యాక్టరీ తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు నాలుగో వార్డ్ కౌన్సిలర్ కన్నం యుగదీశ్వర్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాటికొండ రవి కిరణ్ , దొంగల రాజేందర్, పెండ్యాల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి భూక్య భాగ్య, కార్యాలయం కార్యదర్శి వట్టెం తిరుపతి, అర్బన్ అధ్యక్షులు గీస సంపత్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య , జిల్లా నాయకులు దేశెట్టి గోపాల్ బూర పద్మ అజ్మీర సునీత పద్మ పొన్నాల కొమరయ్య విజేందర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 55 రోజుల పాటు అమర్నాథ్ యాత్రికులకు అన్నదానం

**ప్రజాపక్షం/సిద్దిపేట:** ప్రపంచ ప్రఖ్యాత అమర్నాథ్ తీర్థయాత్ర సందర్భంగా ఈ ఏడాది 55 రోజుల పాటు భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు అమర్నాథ్ అన్నదాన సేవా సమితి అధ్యక్షుడు శివ్వా శ్రీనివాస్ తెలిపారు. ప్రసన్నాజనేయ చారి టెబుల్ ట్రస్ట్ భవనంలో అమర్నాథ్ అన్నదాన సేవతి సమితి చైర్మన్ చీకోటి మధుసూదన్, ప్రధాన కార్యదర్శి మాంకాల నవీన్, లింగమూర్తితో కలిసి సిద్దిపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జూన్ 3నుండి ఆగస్టు 28 వరకు బాల్తాల్, పంచతరణి, అమర్నాథ్ గుహ సమీపంలో దక్షిణాది రుచులతో అన్నదాన సేవలు అందించనున్నట్లు తెలిపారు. గత 14 ఏళ్లుగా దాతల సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 15న అమర్నాథ్ యాత్ర సరుకులతో వెళ్లే లారీని సిద్దిపేట శరభేశ్వర ఆలయం వద్ద మెదక్ ఎంపి రఘునందన్ రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకకర్రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్,ప్రజాప్రతినిధులు జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. సమావేశంలో ప్రతినిధులు గౌరిశెట్టి శరభయ్య, అయితా రత్నాకర్, గంప శ్రీనివాస్, జిల్లా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షాక్తో అసిస్టెంట్ లైన్ మెన్ మృతి

**ప్రజాపక్షం /సంగారెడ్డి :** సంగారెడ్డి మండలం ఇర్గిపల్లి గ్రామానికి చెందిన తలారి రంజిత్ కుమార్ (34) టీజీఎస్పిడిసిఎల్ అసిస్టెంట్ లైన్మెన్గా విధులు నిర్వహస్తున్నారు. శనివారం ఉదయం సుమారు. 09.20 గంటల సమయంలో గ్రామానికి చెందిన గౌండ్ల భర్తయ్య పొలంలోని ట్రాన్స్ పార్మర్ ఫ్యూజ్ పోయిందని సమాచారం అందడంతో దానిని అమర్చేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో ఫ్యూజ్ ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ 11 కేవీ విద్యుత్ లైన్కు కుడి చేయి స్థానికులు అతడిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అ,సహోద్యోగులు, గ్రామస్థులు తీవ్ర దిగ్బ్రాంతికి గురయ్యారు. ఘటనపై సంబందిత అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం

# కట్ట మైసమ్మ జాతరకు ఆహ్వానం

**ప్రజాపక్షం /హత్నూర:** హత్నూర మండలం సాదుల్లానగర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆద్వర్యంలో ఆదివారం నిర్వహించే కట్టమైసమ్మ జాతర ,బోనాల ఉత్సవాలకు ఆహ్వానిస్తూ నర్సాపూర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మన్నె దిగంబర్రావు శనివారం నర్సాపూర్లోని ఆయన నివాసంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కృష్ణ ఉప సర్పంచ్ ప్రసాద్ ,వార్డు సభ్యులు గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి: ఎస్‌పి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రజల ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని, కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా అడిషనల్ ఎస్పి నరేష్ కుమార్ పోలీసు అధికారులకు సూచించారు. భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు, సీసీ కెమెరాల పనితీరు, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని, కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శక పోలీసు సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు.

## అగ్నివీర్‌కు ఎంపికైనా సిద్ధార్థ్‌కు సన్మానం

**ప్రజాపక్షం/టేకుమట్ల:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండల కేంద్రానికి చెందిన అజ్మీరా సిద్ధార్థ్ భారత సైన్యంలో అగ్నివీర్‌గా ఎంపిక కావడంతో గ్రామ సర్పంచ్ మాట్ల శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి అది సునిత రఘు ఆధ్వర్యంలో సిద్ధార్థ్‌కు సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సేవ కోసం గ్రామం నుంచి యువకుడు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమన్నారు. అగ్నివీర్‌గా ఎంపికైనా అజ్మీరా సిద్ధార్థ్‌కు ట్రాలీ బ్యాగ్‌ను బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అడగాని సాంబ శివుడు, వార్డు సభ్యులు,పంచాయితీ సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గోన్నారు.

## డాక్ సేవక్ పదవీ విరమణ.

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పోస్టాఫీసులో గత 40 సంవత్సరాలుగా గ్రామీణ డాక్ సేవక్‌గా సేవలు అందించిన కాళేశ్వరం గ్రామానికి చెందిన సయ్యద్ యూసుప్ శనివారం పదవీ విరమణ చేయడంతో మహాదేవపూర్ సబ్ పోస్టాఫీసులో పోస్ట్ మాస్టర్ గందెసిరి లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో యూసఫ్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు పోస్టాఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన పంచాయతీ పాలకవర్గం

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** నూతనంగా ఎస్సై బాద్యతలు చేపట్టిన ఎస్సై సాంబమూర్తిని సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో పాలకవర్గం శనివారం ఘనంగా సాన్మానించారు.ఈ సందర్భంగా మహాదేవపూర్ ఎస్సైగా బాద్యతలు చేపట్టిన ఎస్సై సాంబమూర్తి,రెండవ ఎస్సై రమేష్‌లను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుంగల శ్రీజ,వార్డు సభ్యులు గడ్డం స్వామి,చీర్లవంచ చంద్రశేఖర్,నల్లబూగ సమ్మయ్య,కొండపిల్ల రాములు,మహ్మద్ బిన్ అలి,పడాల రాజమౌళి,నయ్యూమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో సన్మానం

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో శనివారం ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపెల్లి సురేష్ ఆధ్వర్యంలో ఎస్సై సాంబమూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహాదేవపూర్ ఎస్సైగా నూతనంగా బాద్యతలు చేపట్టిన సాంబమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ టౌన్ అధ్యక్షుడు చింతకుంట సదానందం, సీనియర్ నాయకులు ఆయిల్ల సమ్మయ్య, ఆత్కూరి సారయ్య, చింతకుంట్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెగా రక్తదాన శిబిరం

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా నేడు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐటి మాస్టర్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, మిరాకిల్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించబడుతున్నట్లు నిర్వాహకులు వేముల శంకర్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గత 14 సంవత్సరాలుగా నిరంతరంగా రక్తదాన ఉద్యమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఎంజీఎం ఆసుపత్రికి 15000 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించి అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా అత్యవసర రోగులకు ప్రాణదానంగా నిలిచే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా ఒకరి ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుందని, ఆరోగ్యవంతులైన యువత, మహిళలు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అవయవ దానంపై అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించబడుతుందని, సమాజ సేవలో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖులను సన్మానించనున్నట్లు తెలిపారు. నేడు ఉదయం 10:00 గంటల నుండి ఐటి మాస్టర్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, భూపాలపల్లి నందురక్తదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. సంప్రదించవలన మొబైల్: 95427 36524 సంప్రదించాలని కోరారు.



## గ్యాస్ కొరత సాకుతో ధరల దోపిడీ?

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండల కేంద్రంలో గ్యాస్ కొరత కమర్షియల్ సిలిండర్ల ధరల పెరుగుదలను సాకుగా చూపుతూ కొందరు హోటళ్లు టిఫిన్ సెంటర్లు బేకరీలు ఆహార పదార్థాల ధరలను పెంచుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి ఉదయం టిఫిన్ల నుంచి భోజనం హోటళ్లు వరకు ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు ఆర్థిక భారం మోయాల్సిన పరిస్థితి ఏర్పడింది వ్యాపారులు కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరల పెరుగుదల వల్లే ధరలు పెంచాల్సి వచ్చిందని చెబుతున్నప్పటికి వాస్తవానికి కొన్ని వ్యాపార సంస్థలు వాణిజ్య అవసరాలకు వినియోగించాల్సిన కమర్షియల్ సిలిండర్లకు బదులుగా గృహ వినియోగానికి ఉద్దేశించిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లనే ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి ప్రభుత్వ నిబంధనల ప్రకారం హోటళ్లు రెస్టారెంట్లు బేకరీలు ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు వంటి వాణిజ్య సంస్థలు కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్లను మాత్రమే వినియోగించాలి. అయితే కొందరు నిర్వాహకులు తక్కువ ధరకు లభించే డొమెస్టిక్ గ్యాస్‌ను ఉపయోగిస్తూ మరోవైపు కమర్షియల్ గ్యాస్ ఖర్చులు పెరిగాయని చెబుతూ వినియోగదారులపై అదనపు భారం మోపుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి హోటళ్లు టిఫిన్ సెంటర్ బేకరీల్లో వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్లపై పరిశీలన చేపట్టాలని నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గ్యాస్ కొరత పేరుతో ధరల పెంపు ...గృహ గ్యాస్‌తో వ్యాపారం ...నష్టపోతున్నది మాత్రం సామాన్యుడే ! అనే విమర్శలు వినిపిస్తున్న వేళ ఈ వ్యవహారంపై అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా ? లేక ప్రజల పై భారం ఇలాగే కొనసాగుతుందా ? అన్నది ప్రస్తుతం చర్చనీయాశంగా మారింది.

## అంగవైకల్యాన్ని జయించి ఐఐటిలో సీటు సాధించి కౌశిక్



**ప్రజాపక్షం/కాటారం:** దృఢ సంకల్పం పట్టుదల ఉంటే ఎలాంటి అవరోధాలనైనా అధిగమించి లక్ష్యాన్ని సాధించవచ్చని కాటారం జిల్లా పరిషత పాఠవాల విద్యార్థి చీమల కౌశిక్ నిరూపించాడు.అంగవైకల్యం ఉన్నప్పటికీ తన ప్రతిభతో ఐఐటి బాసర లో సీటు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. కాటారం మండలకేంద్రాఇని చేందిన కౌశిక్ చిన్నప్పటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకుని శారీరక ఇబ్బందులు ఎదురైనా ఏమాత్ర వెనుకడుగు వేయకుండా కష్టపడి చదివి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాడు.అతని ప్రతిభ,నిరంతర శ్రమ ఫలితంగా బాసర ఐఐటిలో సీటు సాధించేలా చేసింది,కౌశిక్ విజయం పట్ల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు,గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ కౌశిక్ సాధించిన విజయం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అన్నారు.అంగవైకల్యం విజయానికి అడ్డురాదని ఆత్మ విశ్వాసం,కృషి ఉంటే ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చని అన్నారు.కౌశిక్ భవిశ్యత్తులో ఉన్నతంగా దగాలని ఆకాంక్షించారు.

## భారత్–అమెరికా స్వచ్ఛ వాణిజ్య ఒప్పందం నుండి వైదొలగాలి

**ప్రజాపక్షం/ములుగు:** అమెరికాతో భారత్ చేసుకున్న మధ్యంతర స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం నుండి వైదొలగాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అఖిల భారత రైతు కూలి సంఘం ములుగు, భూపాలపల్లి డివిజన్ ప్రథమ మహాసభ వెంకటాపురం మండల కేంద్రంలో బొమ్మెడ సాంబయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా వచ్చిన రాచర్ల బాలరాజు మాట్లాడుతూ ఇప్పటికే దేశ వ్యవసాయ రంగం బహుళ జాతి సంస్థల బడా కార్పొరేట్ల సామ్రాజ్యవాదుల పెత్తనంలోకి వెళ్ళాయన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇటీవల అమెరికాలో చేసుకున్నటువంటి స్వేచ్ఛ వానికి ఒప్పందంలో భారత వ్యవసాయ రంగంపై అమెరికా సామ్రాజ్యవాదుల పెత్తనం మరింత పెరుగుతుందని అమెరికా నుండి దిగుమతి చేసుకునే వ్యవసాయ ఉత్పత్తులపై జీరో పైసా పన్ను కూడా వేయలేదని భారత్ నుండి అమెరికాకు ఎగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులపై 18 శాతం సుంకం విధించబడిందని ఇది భారతదేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే విధంగా ఉందని ఆయన విమర్శించారు. ఈ ఒప్పందం నుండి మోడీ ప్రభుత్వం వైదొలగాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ ములుగు భూపాలపల్లి ప్రాంతాల్లో 40 సంవత్సరాలకు పైగా పేదలు పోడు వ్యవసాయం చేసుకుంటున్నారని ఈ వ్యవసాయ భూముల్లో గత టిఆర్ఎస్ ప్రభుత్వం భూములు సాగు చేసుకోకుండా ఆపివేశారని అక్రమ కేసులు బనాయించారని దీనిపై మా పార్టీ అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా పోడు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే సింగరేణి యాజమాన్యం వలన భూములు కోల్పోయిన రైతులకు 2013 భూ సేకరణ చట్టం ద్వారా నష్టపరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మహాసభలో పోడు భూములకు పట్టాలివ్వాలని, రైతులకు రైతు బంధు డబ్బులు ఒకేసారి అందజేయాలని, మక్కలు వరి ధాన్యం కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వెంటనే వారి ఖాతాలో డబ్బులు జమ చేయాలని సింగరేణిలో భూములు కోల్పోయిన వ్యవసాయ రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని పెరిగిన యూరియా ధరలు తగ్గించాలని తీర్మాణించారు.



## దినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో తిమ్మంపేట గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కోరం అంజమ్మ నారాయణ కుమారుడు కోరం అరుణ్ ఇటీవల ఓడగూడెం మూలమలుపు వద్దా బైక్ అదుపు తప్పి అకాల మరణం చెందాడు. శనివారం అరుణ్ దిన కర్మలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై కుటుంబాన్ని సభ్యులను ఓదార్చి పరామర్శించి అరుణ్ చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమం లో గుమ్మడి సోమయ్య, ఆక రాధాకృష్ణ, రామచంద్ర బాబు, అయ్యోరి యాణయ్య, చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, ముత్తినేని ఆదినారాయణ, పచ్చా శేషగిరి రావు, భగవాన్ రెడ్డి, బడిశా ఆదినారాయణ, బట్టర్ శెట్టి గౌతమ్ పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం రాజకీయ భాగస్వామ్యం కోసం ఐక్యం కావాలి

**ప్రజాపక్షం/కాటారం:** సామాజిక న్యాయం రాజకీయ భాగాస్వామ్యం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఏకం కావాలని బిసి,ఎస్సీ,ఎస్టీ జేఏసి జిల్లా కన్వీనర్ రాదండి దేవేవందర్ పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలో సామాజిక న్యాయం, రాజ్యాధికరమే లక్ష్యంగా తలపెట్టిన భారీ బహిరంగ సభ కరపత్రాలను ఆవిశ్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ రాదండి దేవేవందర్,కోఆర్డినేటర్ కొత్తూరి రవిందర్ మాట్లాడుతూ ఈ నెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే భారీ భహిరంగ సభకు బిసి ఎస్టీ, ఎస్సీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినతర్వాత వెనుకబడిన వర్గాల జీవితాల్లొ కొంత మార్పు వచ్చినా పూర్తిస్థాయిలో సామాజిక, ఆర్థిక, రాజకీయసాధికారత అందలేదని అన్నారు. జానాభా నిష్పత్తి ప్రకారంవాటా, రాజ్యాధికారం, దక్కాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో చైతనయం కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి, ఎస్సీ, ఎస్టీ జేఏసి జిల్లా కోకన్వీనర్ అజ్మీరా సమ్మయ్య నాయక్, నాయకులు చిట్యాల శ్రీనివాప్, అంబేద్కర్ సంఘం నాయకులు ఆయిలి వెంకన్న, ఆత్కూరి బాలరాజు, కోరాళ్ల శ్యామ్, ఖమ్మంపల్లి రమేష్, బొల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలి

**ప్రజాపక్షం/చొప్పదండి** :యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని బ్లడ్ మోటివేటర్ గొల్లపల్లి నరేశ్ కోరారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన గొల్లపల్లి నరేశ్ అత్యవసర సమయంలో రక్తదానం చేస్తూ ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ఇప్పటికి 41 సార్లు రక్తదానం చేసి విలువైన ప్రాణాలు కాపాడుతూ ఉన్నాడు. అదేవిధంగా ప్రత్యేక రోజులోనూ రక్తదాన శిబిరాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కొత్త రక్తదాతలను తయారు చేస్తున్నాడు. జూన్ 14 వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా ప్రతి ఒక్కరూ రక్తాన్ని అందించడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని యువత కూడా సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి రక్తం దానం చేయాలని కోరారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం

**ప్రజాపక్షం/చొప్పదండి:**ప్రధాని మోదీ 12 ఏళ్ల ప్రజాసేవను పురస్కరించుకొని బిజెపి జాతీయ నాయకత్వం పిలుపుమేరకు పట్టమంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం మన బడి మన బాధ్యత స్వచ్ఛత అభియాన్ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా కోశాధికారి వైద రామనుజం ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఉదయం నాయకులతో కలిసి టిఫిన్ బై ఠక్ నిర్వహించిన అనంతరం పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమ ంలో బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్, కౌన్సిలర్ జిట్టా మంగ కుమా ర్, పట్టణ ప్రధాన కార్యదర్శి చల్లా అనూష్, బిజెవైఎం జిల్లా నాయకులు మంచికట్ల మ ల్లేశ్, సమర్‌రెడ్డి, తడూరి రామకృష్ణ, అర్దవెల్లి శ్రీనివాస్, కోటగిరి ప్రశాంత్, అనుకారి సా యికృష్ణ, గంగు సంపత్, మహిళామోర్చ అ ధ్యక్షురాలు పెచికాల రమాదేవి, ఒబిసి మో ర్చా అధ్యక్షుడు అమరగొండ తిరుపతి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మనీశ్ రెడ్డి, ఎగురుల అంజయ్య, అజయ్‌తోపాటు కార్యకర్తలు పాల్గొని శ్రమదానం చేశారు.

# బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

### హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్ డి రాంకుమార్




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రతి ఉద్యోగి తమ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, రికార్డుల నిర్వహణ, తమ పరిధిలోని ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకునేలా చూడాలని అనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్.డి. రాంకుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన బాలసముద్రం లోని వడ్డెర కాలనీ ,వడ్డేపల్లి మిడిదొడ్డి కాలనీ అంగన్వాడి సెంటర్, ఎస్బిహెచ్ కాలనీలో నిర్వహిస్తున్న అవుట్ రీచ్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని అలాగే వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారి దగ్గర అందుబాటులో ఉన్నటువంటి వ్యాక్సిన్ లను, వ్యాక్సిన్ భద్రపరిచే విధానం అలాగే వారు వ్యాక్సిన్ ఇస్తున్న తీరును గమనించారు. మాతా శిశు సంరక్షణ కార్డు లో తల్లికి బిడ్డకు అందిస్తున్న అన్ని సేవలు వివరాలను సరిగా నమోదు చేయాలని, వ్యాక్సిన్ డ్యూలిస్ట్ ప్రకారం అందరికి సమాచారం అందించాలని అన్నారు. ఎంసిపి కార్డ్ లో వివరాలు సరిగా నమోదు చేయని ఏ ఎన్ యం లను మందలించారుఅలాగే అక్కడికి వచ్చినటువంటి తల్లులతో వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం లో ఓపిక, ఇతర ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను, సాధించిన ప్రగతిని ఆయన సమీక్షించారు. మెడికల్ స్టోర్, వ్యాక్సిన్ భద్రపరిచే విధానాన్ని ఆయన పరిశీలించారు. వైద్యాధికారులు, సూపర్వైజర్లు సిబ్బందికి అవసరమైనటువంటి సూచనలు అందిస్తూ వారి పనితీరును మెరుగుపరిచేలా, రికార్డుల నిర్వహణ సరిగా ఉండేలా చూడాలన్నారు. ఈ రోజు 53 మందికి సేవలందించామని 6 గురికి 20 డోసులు వాక్సిన్ ఇవ్వడం జరిగిందని వడ్డేపల్లి వైద్యాధికారి డాక్టర్ మాలిక డిఎంహెచ్ఓ గారికి వివరించారు.వడ్డేపల్లి వైద్యాధికారి డాక్టర్ మాలిక బోడగుట్ట వైద్యాధికారి డాక్టర్ సృజనలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారున్ని కోల్పోయాం



**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలో రాజుపేట గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మలికంటి శంకర్ గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి శుక్రవారం హుటాహుటిన ఏటూరునాగారం హాస్పిటల్ లో మార్చరి రూమ్ లో ఉన్న మృతి దేహాన్ని సందర్శించి భావోద్వేగానికి గురై అలాగే శనివారం స్వగృహమైన రాజుపేటలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఓదార్చారు. ఈ సందర్భంగా నాగ జ్యోతి మాట్లాడుతూ, శంకర్ అకాల మరణం పార్టీకి, ఉద్యమ శక్తులకు తీరని లోటని పేర్కొంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మంగపేట మండల పార్టీ మాజీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, మండల మాజీ ప్రధాన కార్యదర్శి రాజుయాదవ్, మల్లూర్ దేవస్థాన మాజీ చైర్మన్ నూతిల కంటి ముకుందం, పార్టీ సీనియర్ నాయకులు, కర్రీ శ్యాంబాబు, చల్లగురుగుల తిరుపతి, పార్టీ నాయకులు ఎండి హుస్సేన్ పంజాల సత్యం రావుల రమణ చదలవాడ సాంబశివ రావు, రొడ్డ సుదర్శన్, సాంబులు గుండారాపు రమేష్,పిల్లలమర్రి వేణు, గౌని రమేష్ గౌడ్,మంచాల నాగేందర్ సోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

## జర్నలిస్టు సతీష్ కుమార్ కు పితృవియోగం పరామర్శ

### పలువురు జర్నలిస్టులు, ప్రముఖులు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా నవ తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్ తండ్రి ఎర్రం సమ్మయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. భూ పాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో పలువురు జర్నలిస్టులు, ప్రముఖులు పాల్గొని నివాళులర్పించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో టిడబ్ల్యూజెఎఫ్ నాయకులు బొక్క దయాసాగర్ పియుడబ్ల్యూజే 143 జిల్లా నాయకులు మంతెన సమ్మయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, డిఎస్పి ధర్మ సమాజ పార్టీ నాయకులు కొత్తూరు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వరికొయ్యాలు కాల్చొద్దు..

**ప్రజాపక్షం/గూడూరు:** రైతులు పర్యావరణ పరిరక్షణతో పాటు నేల సారాన్ని కాపాడే వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని గూడూరు మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ సూచించారు. శనివారం మండలంలోని నెలవంచ గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల నిర్వహణ పంట మార్పిడి నానో యూరియా వినియోగం నకిలీ విత్తనాల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వరి కోత అనంతరం పోలాల్లో మిగిలే కొయ్యాలను కాల్చడం వల్ల గాలి కాలుష్యం పెరగడంతో పాటు నేలలో కలపడం పశువుల మేతగా వినియోగించడం బయోగ్యాస్ తయారీ వంటి ప్రత్యామ్నాయ పద్ధతులను రైతులు అవలంబించాలని సూచించారు. పంట మార్పిడి విధానాన్ని పాటించడం ద్వారా నేల సారవంతం పెరగడంతో పాటు పురుగులు వ్యాధుల ప్రభావం తగ్గుతుందని చేప్పారు. వరి తర్వాత పప్పుధాన్యాలు మొక్కజోన్న వంటి పంటలను సాగు చేయడం ద్వారా ఎరువుల ఖర్చు తగ్గిదిగుబడులు పెరిగే అవకాశం ఉంటుందని వివరించారు.రైతులు సాధారణ యూరియా వినియోగాన్ని తగ్గించి నానో యూరియా వినియోగాన్ని పెంచాలని దీనివల్ల మొక్కలకు ఫోషకాలు సమర్థవంతంగా అందడంతో పాటు ఎరువుల వ్యయం తగ్గుతుందని తెలిపారు.నకిలి విత్తనాల యోసాలకు గురికాండా తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన విత్తన విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ప్రతిసారి బిల్లులను భద్రపరచుకోవాలని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ అధికారి రాజు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గోన్నారు.

## ఎన్ఎస్‌యుఐ జాతీయ అధ్యక్షుడిని కలిసిన రాష్ట్ర కార్యదర్శి

**ప్రజాపక్షం / గంగాధర :**నీట్ పేపర్ లీకేజీ, సిబిఎస్ఇలో అవకతవకతలతో విద్యా వ్యవస్థను వ్యాపారం చేస్తున్నారని నిరసిస్తూ చేపట్టిన రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమానికి హాజరైన ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షులు వినోత్ జాకర్‌ని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల సుమంత్ శనివారం హైదరాబాద్‌లో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ ఎన్ఎస్‌యుఐ రాష్ట్రంలో, కరీంనగర్ జిల్లాలో మరింత బలోపేతం చేస్తామని అన్నారు.

## విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

**ప్రజాపక్షం/చొప్పదండి:**విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆ సక్తి చూపి భావిభారత పౌరులుగా ఎదగాలను డిసీసీ వర్కింగ్ ప్రెసిడె ంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి సూచించారు. గతనెల రోజులుగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించారు. శిబిరంలో విద్యార్థులు సుమారు 30 మంది పాల్గొన్నారు. శనివారం ఉచిత వేసవి శి క్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియల్ వాలీబాల్ క్రీడాకారులు బొడిగె వెంకటేశ మేడి శంకరయ్య, యామ మల్లేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జన రంజక పాలనను అందిస్తున్న బిజెపి

### రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** దేశంలో మోడీ ప్రభుత్వం జనరంజక పాలనను అందిస్తుందనిరాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ హాజరై మోడీ ప్రభుత్వ విజయాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ పుష్కరకాల పాలనను ఎలాంటి మచ్చ లేకుండా భారత జాతి గర్వపడేలా పూర్తి చేశారని, భారతీయ జనతా పార్టీ ఆయన నాయకత్వంలో దేశానికి సుస్థిరమైన, ప్రజాకేంద్రిత పాలన అందించిందని పేర్కొన్నారు. దేశ చరిత్రను, సంస్కృతిని, విశ్వాసాలను ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడిగా మోడీ నిలిచారని అన్నారు.ఒకప్పుడు ఆర్థిక సంక్షోభంలో ఉన్న భారత్ నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా ఎదిగిందని, కాపిటల్ ఎక్స్‌పెండిచర్ భారీగా పెరిగి మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగవంతమైందని తెలిపారు. మహిళల గౌరవాన్ని కాపాడేందుకు కోట్లాది మరుగుదొడ్లు నిర్మించడం, నాలుగు కోట్లకు పైగా ఇళ్లను నిర్మించి పేదల సొంతింటి కలను సాకారం చేయడం, కరోనా సమయంలో 80 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు అందించడం వంటి కార్యక్రమాలు చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.6,000 ఆర్థిక సహాయం, ఎరువులపై భారీ సబ్సిడీలు, గ్రామీణ రహదారుల అభివృద్ధి, జాతీయ రహదారుల విస్తరణ, విమానాశ్రయాల సంఖ్య పెంపు, ప్రతి ఇంటికి తాగునీరు అందించే కార్యక్రమాలు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. అలాగే 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటకు తీసుకురావడం, మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశీయ తయారీని ప్రోత్సహించడం, రక్షణ రంగంలో దిగుమతుల దేశం నుంచి ఎగుమతుల దేశంగా భారత్ ఎదగడం, గ్రీన్ ఎనర్జీ రంగంలో ముందంజ వేయడం, ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవడం, దేశ భద్రతను బలోపేతం చేయడం మోడీ ప్రభుత్వ విశిష్ట విజయాలని తెలిపారు. రామ మందిర నిర్మాణం, దేశ సమైక్యతకు ప్రాధాన్యం, ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచే పాలన, ప్రపంచ వేదికపై భారత ప్రతిష్ఠను పెంచడం వంటి అనేక అంశాల్లో మోడీ గారు చరిత్ర సృష్టించారని కొనియాడారు. మగుండం ఎరువుల కర్మాగారాన్ని రూ.6300 కోట్లతో పునరుద్ధరించడం, కోచ్ ఫ్యాక్టరీ వంటి ప్రాజెక్టులు తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలని, గుజరాత్ తరహాలో అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్యవర్గ సభ్యులు నాలుగో వార్డ్ కౌన్సిలర్ కన్నం యుగదీశ్వర్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాటికొండ రవి కిరణ్ , దొంగల రాజేందర్, పెండ్యాల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి భూక్య భాగ్య, కార్యాలయం కార్యదర్శి వట్టెం తిరుపతి, అర్బన్ అధ్యక్షులు గీస సంపత్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిబ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య , జిల్లా నాయకులు దేశెట్టి గోపాల్ బూర పద్మ అజ్మీర సునీత పద్మ పొన్నాల కొమరయ్య విజేందర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ అధ్యక్షున్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని వెల్గనూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కయ్యం వీరారెడ్డి కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఏలే మల్లిఖార్జున్‌లు శుక్రవారం వీరారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు వీరారెడ్డి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు. వారితో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## వాసవి మాతకు ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/పెంచికలపేట్ :** అధికమాసం పురస్కరించుకుని మండల కేంద్రంలోని సంజీవనగర్ కోదండరామాలయంలో వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మవారికి 33 రకాల నైవేద్యాలను సమర్పించి, అధిక వాయనం అర్పించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆర్యవైశ్య మండల అధ్యక్షురాలు చిలువేరి శారద, పుల్లూరు వనిత కోశాధికారి, సంజీవనగర్ ఆర్యవైశ్య గ్రామ అధ్యక్షురాలు రావుల ఉదయశ్రీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అధికమాసం సందర్భంగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వాసవి మాతను దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చిలువేరి శారద, పుల్లూరు వనిత, రావుల ఉదయశ్రీ, స్థానిక ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

### రాంటేక్ గ్రామాభివృద్ధికి

### రూ.70 లక్షల నిధులు మంజూరు

**ప్రజాపక్షం / భైంసా :** రాంటేక్ గ్రామాభివృద్ధి కి 70 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలియజేశారు. గ్రామం లో సిసి రోడ్ల నిర్మాణంతో పాటు మంతెన డ్రైనేజీ నిర్మాణ చపట్లనున్నట్లు వెల్లడించారు. గతంలో ఎన్నడు లేని విధంగా అన్ని గ్రామాల్లో పెద్ద మొత్తంలో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపట్టామని అదే విధంగా గ్రామాల్లో మహిళా సమైక్యా భవన నిర్మాణాలు, గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు చేపడుతామన్నారు. ఎమ్మెల్యే కు రాంటేక్ సర్పంచ్ః గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి నర్సాగౌడ్ మచ్‌కల్ సర్పంచ్ ఆత్మ స్వరూప్, నాయకులు సాయన్న తదితరులు పాల్గొన్నారు.



## బంబారా ఆశ్రమ పాఠశాలలో దోమల నివారణ మందు పిచికారీ

**ప్రజాపక్షం/వాంకిడి :** వాంకిడి మండలంలోని బంబారా ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శనివారం దోమల నివారణ మందును పిచికారీ చేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ వాంకిడి ఆసుపత్రి ఆరోగ్య విస్తరణాధికారి రవి దాస్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణ, తరగతి గదులు, వసతి గృహాలు, వంటశాల పరిసరాలు, మురుగు నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో ఏసీఎం ఐదు శాతం దోమల నివారణ మందును విస్తృతంగా పిచికారీ చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గ్రామ సర్పంచ్ బెండారే కృష్ణాజీ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పాఠశాల పరిసరాలతో పాటు గ్రామంలోని ప్రతి ఇంటి చుట్టూ పరిశుభ్రతను పాటించాలని, నీరు నిల్వ ఉండే ప్రదేశాలను తొలగించడం ద్వారా దోమల వ్యాప్తిని నియంత్రించవచ్చని సూచించారు. ఆరోగ్య విస్తరణాధికారి రవిదాస్ మాట్లాడుతూ జ్వరం,



తలనొప్పి, ఒళ్లునొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని కోరారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండే పాత్రలను తొలగించాలని పేర్కొన్నారు. ప్రజల సహకారంతోనే సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి రవి దాస్, సర్పంచ్ బెండారే కృష్ణాజీ, ఏఎన్‌ఎం సునంద, ఆశా కార్యకర్త లక్ష్మీ, ఆసుపత్రి సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాల స్థితిగతులపై సమీక్ష.. రామశేషయ్యకు వీడ్కోలు

**ప్రజాపక్షం/మందమర్రి :** సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శనివారం వాహనాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో జీఎం (ఇ అండ్ ఎం) ట్రాన్స్‌పోర్ట్ ఏరియా పరిధిలోని సొంత, అద్దె వాహనాల స్థితిగతులపై ప్రత్యేక ఆరా తీశారు. వాహనాల రకం, ఆర్‌టిఎ ఫిట్‌నెస్, బీమా, కాంట్రాక్టుల గడువు, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. తుక్కు కింద తొలగించాల్సిన వాహనాలపై చర్చించి, రవాణా వ్యవస్థలో పారదర్శకత, వనరుల సద్వినియోగం సాధించడమే లక్ష్యంగా ఈ సమీక్ష నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.మరో కార్యక్రమంలో, కార్పొరేట్ ఆఫీస్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్.వి. రామశేషయ్య జూలై 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఆయనకు జీఎం కార్యాలయంలో ఘన వీడ్కోలు సభ నిర్వహించారు. ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో రామశేషయ్యను శాలువాతో సత్కరించి,



జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఆటో వర్క్‌షాప్ విభాగం సాంకేతిక అభివృద్ధిలో రామశేషయ్య సేవలు చిరస్మరణీయమని, నిబద్ధతతో విధులు నిర్వర్తించి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో ఎన్. రాధాకృష్ణ, బాలాజీ భగవతి ఝా, సి.హెచ్. అశోక్, ఆర్.వి.ఎస్.ఆర్.కే. ప్రసాద్, కిరణ్ కుమార్, నరేష్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## మందమర్రిలో సింగరేణి, రామగిరి రైళ్లు ఆపాలని వినతి

**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి రైల్వే స్టేషన్‌లో సింగరేణి ఎక్స్‌ప్రెస్, రామగిరి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు తక్షణమే హాల్ట్ కల్పించాలని కోరుతూ తెలుగు దేశం పార్టీ నాయకులు శనివారం రైల్వే స్టేషన్ మాస్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షుడు సంపత్ మాట్లాడుతూ ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ఈ రైళ్ల సేవలను వినియోగించుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ, మందమర్రి స్టేషన్‌లో హాల్ట్ లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైళ్లు ఆగకపోవడంతో సమీపంలోని ఇతర స్టేషన్లకు వెళ్లాల్సి వస్తోందని, దీనివల్ల అదనపు ఖర్చులతో పాటు సమయం వృథా అవుతోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ రెండు రైళ్లకు నిలుపుదల కల్పించాలని రైల్వే అధికారులను కోరారు. ప్రస్తుతం మొదటి ప్లాట్‌ఫామ్ వైపు



ఉన్న టికెట్ బుకింగ్ కౌంటర్‌ను రెండో ప్లాట్‌ఫామ్ వైపునకు మార్చాలని, తద్వారా ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని సూచించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రైల్వే శాఖ సానుకూలంగా స్పందించి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలపిన చుచుంద్, గ్రామస్తులు

**ప్రజాపక్షం / భైంసా :** భైంసా మండలంలోని చుచుంద్ గ్రామంలో శివాలయ కళ్యాణమండపానికి 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడంతో పాటు టెండర్ ప్రక్రియ ప్రారంభం అవడంతో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌ను చుచుంద్ గ్రామస్తులు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. సర్పంచ్ గణేష్, మాజీ సర్పంచ్ బాబురావు, డాక్టర్ శిశ, విజయ్ పటేల్, వెంకట్ రావు, యోగేష్, సిద్దిరాం, మాజీ కౌన్సిలర్ అడెల్లు నాయకులు సుభాష్ పాల్గొన్నారు.



## మైనర్లకు మోటార్ బైక్‌లు ఇవ్వడం నేరం

**ప్రజాపక్షం / ఖానాపూర్ :** ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్టేషన్ డ్రైవ్ నిర్వహించిన ఎస్సై రాహుల్ గైక్వాడ్ ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ప్రధాన కూడళ్ల వద్ద పోలీఉలు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీలలో మోటార్ బైక్‌లు డ్రైవింగ్ చేస్తూ ఐదుగురు మైనర్లు పట్టుబడ్డారని, వారి తల్లిదండులను పిలిపించి పిల్లలకి, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని, మైనర్లకు మోటార్ బైక్‌లు ఇవ్వడం నేరమని, అలా పిల్లలకి మోటార్ బైక్ ఇచ్చి ప్రోత్సాహించిన తల్లిదండ్రులపై కేసులు నమోదు అవుతాయని, అందు వలన పిల్లలకు మోటార్ బైకులు ఇచ్చి నిర్లక్ష్యంగా ఉండద్దని తల్లిదండ్రులను హెచ్చరించారు. ఐదుగురుపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలియజేశారు.

## ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఘన స్వాగతం



**ప్రజాపక్షం/నేరడిగొండః** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు శనివారం వచ్చిన జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు మండలంలోని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద ఘన స్వాగతం లభించింది. బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో మంత్రికి పూల బొకేలు అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రికి స్వాగతం పలికారు.

## సమైక్యభవన నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/నేరడిగొండః** నేరడిగొండ మండల కేంద్రంలోని అయ్యప్ప గ్రామ ఐక్య సంఘం నూతన భవన నిర్మాణానికి శనివారం భూమిపూజ నిర్వహించారు. స్థానిక సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. శంకుస్థాపన అనంతరం భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భవిత మండల సమాఖ్య అధ్యక్షురాలు బండి మౌనిక, గ్రామ సంఘాల సభ్యులు రజిత, గంగామణి, మాజీ ఎంపిపి రాథోడ్ సజన్, మాజీ జడ్పిటీసీ పండరి, సీసీ లింగరాజు, గంగాధర్ పాల్గొన్నారు.

## పిహెచ్‌సి భవనాన్ని ప్రారంభించి మంత్రి



**ప్రజాపక్షం/మావలః** మావల మండల కేంద్రం పరిధిలోని బట్టిసావర్గాం గ్రామంలో రూ. 1.43 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవవాన్ని జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం ఘనంగా ప్రారంభించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, స్థానిక శాసనసభ్యులు పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షాలతో కలిసి ఆయన ఈ భవనానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు భశనంలోని వివిధ విభాగాలను, రోగులకు కల్పించిన వసతులను పరిశీలించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ప్రభుత్వం ఈ నూతన భవనాన్ని అందుబాటులోకి తెచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాధన, స్థానిక ప్రజాప్రతినిదులు, వైద్య శాఖ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### చిన్నారికి రూ 5 లక్షల ఎల్‌ఒసి చెక్కు అందజేత

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచు శ్రీధర్ కుమార్తె గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లిఖార్జున్ మానవతాదృక్పథంతో స్పందించారు. విషయం తెలుసుకున్న జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్ళగా ఆయన వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ 5 లక్షల ఎల్‌ఓసీ చెక్కును మంజూరు చేశారు.ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం ప్రజా ప్రతినిధుల భాద్యత అని ఏలే మల్లిఖార్జున్ పేర్కొన్నారు. ఈ చెక్కు మంజూరు చేసిన ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావుకు శ్రీధర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్ఆర్ఐ భుజంగారి భాస్కర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రజాపండరి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.